బస్టాండ్‌ను అందుబాటులోకి తెస్తాం

ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్లటౌన్, జనవరి 30: త్వరలోనే బస్టాండ్‌ను అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. చేవెళ్ల మండల కేంద్రంలో నిర్మిస్తున్న బస్టాండ్ పనులను ఆయన గురువారం నాయకులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. ఎమ్మెల్యే వెంట చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్‌యాదవ్, గుడిమల్కాపూర్ డైరెక్టర్ పాండూయాదవ్, చేవెళ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్దన్ నాయకులు ఉన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత

షాబాద్ : మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం వివిధ గ్రామాలకు చెందిన 34మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, ఏడుగురికి సీఎం సహాయనిధి చెక్కులు ఎమ్మెల్యే కాలె యాదయ్య పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్ రెడ్డి, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య, షాబాద్ ఎంపీడీవో అపర్ణ, తహసీల్దార్ కృష్ణయ్య, డిప్యూటీ తహసీల్దార్ మధు పాల్గొన్నారు.

13శాతం హెచ్ఆర్ఏ అమలు చేయాలి

షాద్‌నగర్‌టౌన్, జనవరి30: షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 8కిలో మీటర్ల పరిధిలో పని చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు 13శాతం హెచ్ఆర్ఏ అమలు చేయాలని ఉపాధ్యాలయ సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆర్డీవో సరితకు వినతి పత్రాన్ని అందజేసి మాట్లాడారు. షాద్‌నగర్ మున్సిపాలిటీ ఏర్పడి సంవత్సరాలు గడుస్తుందని, పీఆర్సీ 2020ఉత్తర్వుల ప్రకారం మున్సిపల్ పరిధిలోకి వచ్చే గ్రామాలు 8కిలో మీటర్లలోపు ఉంటే అక్కడ పని చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు 13శాతం హెచ్ఆర్ఏ చెల్లించాలని ఉందన్నారు. పీఆర్సీ ఉత్వర్వులిచ్చి 5సంవత్సరాలు గడస్తున్న ఇప్పటికీ కేవలం 11శాతం హెచ్ఆర్ఏనే చెల్లిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీ పరిధిలో పని చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు 13శాతం హెచ్ఆర్ఏ ఇస్తున్నా షాద్‌నగర్‌లో అమలు కావడం లేదన్నారు. షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు 13శాతం హెచ్ఆర్ఏ అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు సత్యం, తిరుమలయ్య, కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, నర్సింహులు, శేఖర్ పాల్గొన్నారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

తుర్కయాంజాల్, జనవరి 30: సాధారణ మరమ్మతుల కారణంగా తుర్కయాంజాల్ మున్సిపాలిటీ సబ్‌స్టేషన్ పరిధి రంగనాయకుల గుట్ట ఫీడర్ పరిధిలోని కొహెడ, జనచైతన్య వెంచర్, అల్లూరి వెంచర్, కోల్ట్ స్టోరేజి, రంగనాయకుల గుట్ట దేవస్థానం, సైబర్‌సిటీ, జెనెక్స్ సీడ్ తొర్రూర్, అగ్రికల్చరల్ మార్కెట్ కోల్ట్ స్టోరేజీ కొహెడ ప్రాంతంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ఏఈ రాములు తెలిపారు.

హామీలతో కాంగ్రెస్ పార్టీ మోసం

మొయినాబాద్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు అనేక హామీలను ఇచ్చి, ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అనంతరెడ్డి, సీనియర్ నాయకుడు కొత్త నర్సింహరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 రోజులు పూర్తి చేసుకున్నా ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలను అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలో నిరసన తెలిపి గాంధీ చిత్ర పటానికి నివాళులర్పించి హామీల వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 26 నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా పడుతుందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినా ఇప్పటి వరకు డబ్బులు ఎందుకు జమ కావడం లేదని అన్నారు. హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్లు ఎంఏ రావూఫ్, దారెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ డైరెక్టర్ రాము, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పి.జగన్‌మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు జయవంత్, నర్సింహ్మగౌడ్, సురేందర్‌గౌడ్, చెన్నయ్యయాదవ్, నాయకులు పరమేశ్, షాబాద్ దర్శన్, పాషా, అరవింద్, భాస్కర్, ఆసిఫ్, కిరణ్, కృష్ణ, అజ్మాత్ పాల్గొన్నారు.

చేవెళ్ల రూరల్ : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని నిరసిస్తూ గురువారం చేవెళ్ల మండల పరిధి తల్లారం గ్రామంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్, బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు శేఖర్, బీఆర్ఎస్ నాయకులు కె.శేఖర్, సుదర్శన్, మాణిక్యరెడ్డి, జైపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పండరి, ఉపేందర్‌రెడ్డి, పుథ్వీ, మాజీ ఎంపీటీసీ ఎల్లన్న పాల్గొన్నారు.

మహరాజ్‌పేట్, ముడిమ్యాల్ గ్రామాల్లో..

శంకర్‌పల్లి మండల పరిధి మహరాజ్‌పేట్ గ్రామంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, చేవెళ్ల మండల పరిధి ముడిమ్యాల్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు కరుణాకర్‌రెడ్డి, శేరి రాజు ఆధ్వర్యంలో గాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు అందజేశారు.

మొయినాబాద్‌లో

మొయినాబాద్, జనవరి30: మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం మండల పరిధిలోని అజీజ్‌నగర్‌లో మాజీ ఎంపీటీసీ కొత్త మాణిక్‌రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రాజు, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆమనగల్లులో..

ఆమనగల్లు : ప్రభుత్వం ఏర్పాటై నేటితో 420 రోజులు అయినప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చనందుకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహం వద్ద బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, నాయకులు నిరసన తెలిపారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సయ్యద్ ఖలీల్, రఘు, బాలకృష్ణ, గుత్తి బాలస్వామి, యాదయ్య, మురళి, పంతూనాయక్, శ్రీనునాయక్, రమేశ్‌నాయక్ నాయకులు వెంకటేశ్, ప్రసాద్, జగన్, సోమ్లా, శ్రీను, శంకర్, సైదుల్ గౌడ్, శివ, మహేశ్, దేవేందర్, గణేశ్‌నాయక్, హేమ్లా నాయక్, రమేశ్ ఉన్నారు.



చేవెళ్లలో మహారాజ్‌పేట్ గ్రామంలోని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మహాత్మాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ హామీపత్రాలు అందజేత

షాద్‌నగర్‌టౌన్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నేటికీ 420రోజులు పూర్తవుతున్నా ఇచ్చిన 420హామీలు చేయడంలో ప్రభుత్వ విఫలమైందని కేశంపేట మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ యువనాయకుడు వై. రవీందర్‌యాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులతో కలిసి గురువారం కాంగ్రెస్ ఇచ్చిన 420హామీల కరపత్రాలను అందజేసి నిరసన తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి ఇవ్వాలని మహాత్ముడిని ప్రార్థించారు. కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజ్, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాంరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ మాజీ కో-ఆప్షన్ సభ్యుడు కిషోర్, మండలాధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, నాయకులు శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, నారాయణ, శంకర్, రఘునాథ్, వెంకట్ రెడ్డి, నందకిషోర్, సుధీర్, రామకృష్ణ, ఏజాజ్, సలీం, నర్సింహ, శ్రీనివాస్‌రెడ్డి, భిక్షపతి, రాఘవేందర్‌రెడ్డి, అశోక్, నవీన్, రాజశేఖర్, శ్రీకాంత్, రఘు, రాధాకృష్ణ, సంజు, అశోక్, వెంకటేశ్, సందీప్, గోపాల్, కిరణ్, చందు, శ్రీకాంత్, ఆంజనేయులు పాల్గొన్నారు.

కొందుర్గు : మండలంలోని తంగెళ్లపల్లి గ్రామంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎలుగంటి శ్రీధర్‌రెడ్డి కాంగ్రెస్ మోసాలపై మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కుమారుడు రామకృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

మొయినాబాద్‌లో గాంధీ చిత్ర పటానికి వినతి పత్రాన్ని ఇచ్చి నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

చౌదరిగూడలో..

మహాత్మాగాంధీ వర్ధంతిని చౌదరిగూడ మండలంలో నిర్వహించారు.గాంధీ చిత్రపటానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హఫీజ్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అనంతరం మోసాల కాంగ్రెస్ వైఖరిని ఖండించారు. కార్యక్రమంలో బాబురావు, అబ్దుల్ జబ్బార్, యాదయ్య, నర్సింగరావు, రాములు, మాణయ్య, బంగారు రామచంద్రయ్య, నర్సింహులు, శేఖర్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.



షాద్‌నగర్‌లో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ హామీ పత్రాలతో బీఆర్ఎస్ నేతలు

మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

మహాత్మాగాంధీకి ఘన నివాళి

షాద్‌నగర్‌టౌన్ : జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ చిత్ర పటానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, నాయకులు కాశీనాథ్, తిరుపతి రెడ్డి, బస్వం, శ్రీనివాస్, రాములు, సాధిక్, ఇబ్రహీం, ఖాదర్‌గోరి, అశోక్ పాల్గొన్నారు.

వినాయకగంజ్‌లో..

పట్టణంలోని వినాయకగంజ్‌లో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి కేశంపేట మాజీ ఎంపీపీ రవీందర్‌యాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నరేందర్, మాజీ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజ్, మాజీ కౌన్సిలర్లు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వెంకట్రాంరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ మాజీ కో-ఆప్షన్ సభ్యుడు కిషోర్, మండలాధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, నాయకులు గోపాల్, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, నారాయణ, శంకర్, రఘునాథ్, వెంకట్‌రెడ్డి, నందకిషోర్, సుధీర్, రామకృష్ణ, ఏజాజ్, సలీం, నర్సింహ, శ్రీనివాస్‌రెడ్డి, భిక్షపతి, రాఘవేందర్‌రెడ్డి, అశోక్, నవీన్, రాజశేఖర్, శ్రీకాంత్, రఘు, రాధాకృష్ణ, సంజు, అశోక్, వెంకటేశ్, సందీప్, గోపాల్, కిరణ్, చందు, శ్రీకాంత్, ఆంజనేయులు పాల్గొన్నారు.

తుర్కయాంజాల్ : జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని తుర్కయాంజాల్ మున్సిపాలిటీ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ డీఈ భిక్షపతి, మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, రెవెన్యూ అధికారి శ్రీనివాసులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

నందిగామ : మండల కేంద్రంలో దాసరి శ్రీశైలంయాదవ్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్‌రెడ్డి, యువసత్త అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్, విద్య కమిటీ చైర్మన్ రాములు, బాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నెహ్రూ బాబు, ఆఫీస్, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

ఆమనగల్లు : పట్టణంలో మహాత్మా గాంధీ వర్ధంతిని ఆర్యవైశ్యసంఘం, లయన్స్ క్లబ్, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో 35 మంది పారిశుధ్య కార్మికులకు చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ వసంత ముఖ్యఅతిథిగా హాజరై కార్మికులకు చీరలను అందజేశారు. కార్యక్రమంలోలయన్స్ క్లబ్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, పీఆర్‌వో పాషా, క్లబ్ వైస్ చైర్మన్ బాలకృష్ణ, ప్రోగ్రాం చైర్మన్ రాంమోహ్మన్, వివిధ పార్టీల నాయకులు నేనావత్ పత్యానాయక్, జగన్, సయ్యద్ ఖలీల్ పాల్గొన్నారు.

యాచారం : మహాత్మాగాంధీ వర్ధంతిని మండలం కేంద్రంతో పాటు తక్కల్లపల్లి గ్రామాల్లో ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకుడు రవీందర్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు సురేందర్ గుప్తా, రాజుగుప్తా, లక్ష్మణ్‌గుప్తా, ప్రవీణ్‌కుమార్‌గుప్తా, నరేశ్‌గుప్తా, రామచారి, పరమేశ్ పాల్గొన్నారు.

ఆమనగల్లులో గాంధీ విగ్రహం వద్ద మున్సిపల్ కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న కమిషనర్ వసంత, క్లబ్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, ఆర్యవైశ్యసంఘం నాయకులు

పట్టణ శుభ్రతలో కార్మికుల పాత్ర కీలకం

షాద్‌నగర్‌టౌన్, జనవరి30: షాద్‌నగర్ పట్టణ పరిశుభ్రతలో కార్మికుల పాత్ర కీలకమని షాద్‌నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. మున్సిపల్ పాలకవర్గం పదవీ కాలం పూర్తయిన సందర్భంగా గురువారం మున్సిపాలిటీ కార్యాలయంలో 20వ వార్డు మాజీ కౌన్సిలర్ కొందూటి మహేశ్వరితో కలిసి మున్సిపల్ కార్మికులకు కానుకలను అందజేయడంతో పాటు భోజనాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకన్న, మాజీ కౌన్సిలర్లు అంతయ్య, ఈశ్వర్‌రాజు, వెంకట్రాంరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సర్వర్‌పాషా, నాయకులు శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, శంకర్, నందకిషోర్, సుధీర్, శ్రీశైలం, యాదగిరి, ఏజాజ్, అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.



కార్మికులకు కానుకలను అందజేస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ నరేందర్

నేటి నుంచి కుష్టువ్యాధిపై అవగాహన

కేశంపేట, జనవరి 30: గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో కుష్టువ్యాధి గ్రస్తులతో ఎలా వ్యవహరించాలన్న విషయమై డాక్టర్ నిఖిత ఆరోగ్య సిబ్బందితో గురువారం ప్రతిజ్ఞ చేయించారు. నేటి నుంచి ఫిబ్రవరి 13వరకు కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు. అదేవిధంగా వేముల్‌నర్వ గ్రామంలోని గాంధీ విగ్రహానికి యువజన సంఘం ఆధ్వర్యంలో ఆనంద్‌రెడ్డి, మనోహర్‌గౌడ్, ప్రతాప్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నిబంధనలు పాటించని డ్రైవర్లపై చర్యలు తీసుకోవాలి

చేవెళ్లటౌన్, జనవరి 30: హెవీ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా స్కూల్ బస్సులు నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఐటీయూ, యూనియన్ నాయకులు పోలీసులను కోరారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్లు, యూనియన్ లీడర్లతో కలిసి సమావేశం నిర్వహించి చేవెళ్ల ఎస్సై శ్రీకాంత్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొన్ని ప్రైవేటు పాఠశాలలో హెవీ డ్రైవింగ్ లైసెన్స్‌లు లేకపోయిన వారితో బస్సులు నడిపిస్తున్నారని, అలాంటి స్కూల్ యాజమాన్యాల పై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు దేవేందర్, యూనియన్ మండల అధ్యక్షుడు కృష్ణయ్య, డ్రైవర్లు పాల్గొన్నారు.

ఎస్సై శ్రీకాంత్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న సీఐటీయూ, యూనియన్ నాయకుల

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ఆదిబట్ల, జనవరి 30: ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న సిబ్బంది అదనపు కార్యక్రమాధికారులు, ఇంజినీరింగ్ కన్సల్టెంట్లకు, కంప్యూటర్ ఆపరేటర్లు, క్షేత్ర సహాయకులకు ఇతర సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న 3 నెలల జీతాలు మంజూరు చేయాలని కోరుతూ గురువారం ఉపాధిహామీ ఉద్యోగుల ఐక్యకార్యచరణ కమిటీ జేఏసీ ఆధ్వర్యంలో రంగారెడ్డి కలెక్టర్‌కు వినితి పత్రం అందజేశారు. జేఏసీ చైర్మన్ నాగభూషణం మాట్లాడుతూ వెంటనే ఉపాధిహామీ ఉద్యోగులకు పే స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ గౌరవ అధ్యక్షుడు చరణ్‌గౌతం, జనరల్ సెక్రెటరి తిరుపతాచారి, కో చైర్మన్ నర్సింహులు, వీరాసింగ్, రహమత్, వీరాంజనేయులు, శివశంకర్‌రెడ్డి, శ్రీనివాస్, లక్ష్మణ్, కరుణశ్రీ, నాగేశ్వరి, నర్సింగ్‌రావు, వెంకట్, అంబిక, పరుశురాం పాల్గొన్నారు.

నాబార్డ్ కరదీపిక ఆవిష్కరణ

ఆదిబట్ల, జనవరి 30: రాబోయో 2025-26 సంవత్సరానికి నాబార్డ్ ద్వారా పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ కరదీపికను గురువారం రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో రంగారెడ్డి కలెక్టర్ సి నారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాబార్డ్ ప్రతి జిల్లాకు ప్రతి సంవత్సరం పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ పీఏల్‌పీని సిద్ధం చేస్తుందన్నారు. ప్రాధాన్యత విభాగంలో జిల్లాలో అందుబాటులో ఉన్న భౌతిక, ఆర్థిక సామర్థ్యాన్ని అంచనా వేస్తుంది అన్నారు. దీని ఆధారంగా చేసుకుని జిల్లాలోని లీడ్ బ్యాంక్ జిల్లాలోని వివిధ బ్యాంకుల ద్వారా అమలు చేయడానికి వార్షిక జిల్లా క్రెడిట్ ప్లాన్ ఏసీపీని సిద్ధం చేస్తుందన్నారు. దీని ప్రకారం రంగారెడ్డికి సంబంధించిన 2025-26 పీఎల్‌పీని ప్రారంభించామన్నారు. పంట ఉత్పత్తి, నిర్వహణ మార్కెటింగ్ కోసం రూ 4633.34 కోట్లు, వ్యవసాయం, అనుబంధ వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాల కోసం టర్మ్‌లోన్ రూ 2107.22 కోట్లు, వ్యవసాయం మౌలికసదుపాయాల కోసం రూ. 803.19కోట్లు, అనుబంధ కార్యకలాపాల కోసం రూ 2,464.30 కోట్లు, సూక్ష్మచిన్న మధ్యతరహా సంస్థలు ఎంఎస్ఎంఈ కోసం రూ 20,342.65 కోట్లు, ప్రాధాన్యతా రంగానికి రూ 32,062.17కోట్లుగా నాబార్డ్ ఆర్థిక అంచనా వేసిందని అన్నారు. కార్యక్రమంలో నాబార్డ్ అధికారులు శ్రీహర్ష రఘురామ్, శ్రీ యాదగిరి, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

ఎంపీటీసీల డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల

కొత్తూరు, జనవరి 30: కొత్తూరు మండల ఎంపీటీసీల డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను పంచాయతీ రాజ్ రూరల్ డెవెలప్‌మెంట్ (ఎంజీఏఈ) డిపార్ట్‌మెంట్ ద్వారా వెల్లడించింది. 2020 పంచాయతీరాజ్ ఎన్నికల తర్వాత కొత్తూరును కొత్తూరు తండా, కుమ్మరిగూడ, తిమ్మాపూర్, స్టేషన్ తిమ్మాపూర్, ఫాతిమాపూర్‌లను కలిపి మున్సిపాలిటీగా ఏర్పాటు చేశారు. అయితే అప్పటికే ఇక్కడ ఇద్దరి ఎంపీటీసీలు ఎన్నికై ఉన్నారు. ఇప్పుడు ఈ రెండు ఎంపీటీసీల స్థానాలను తొలగించింది. కొత్తూరు మండల ఎంపీటసీల పరిమితులను నిర్ణయించారు. ఇందులో భాగంగా..

ఎంపీటీసీ స్థానం	పరిధి
గూడూర్	గూడూరు, మక్తగూడ, మల్లాపూర్ తండా
తీగాపూర్	తీగాపూర్, మల్లాపూర్
పెంజర్ల	పెంజర్ల
కొడిచెర్ల	కొడిచెర్ల, కొడిచెర్ల తండా, ఎస్‌బీపల్లి
ఇన్ముల్‌నర్వ	ఇన్ముల్‌నర్వ
సిద్దాపూర్	సిద్దాపూర్, వైఎం తండాలుగా పరిమితులను నిర్ణయించారు.

అయితే ఎంపీటీసీల ముసాయిదాను జనవరి 30 ప్రచురించారు. అలాగే జనవరి 30 నుంచి 31 వరకు రెండు రోజుల పాటు ఫిర్యాదులను స్వీకరించనున్నారు. దీంతో పాటు ఫిబ్రవరి 1న అభ్యంతరాలను పరిష్కరిస్తారు. అలాగే 3, ఫిబ్రవరి తుది ప్రకటనను వెలువరించనున్నారు.

మొయినాబాద్ : మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోనికి 8 ఎంపీటీసీ స్థానాలు విలీనం కాగా 9 ఎంపీటీసీ స్థానాలు మిగిలినాయి. అప్పాజిగూడ గ్రామ పంచాయతీలోని జనాభా, చిలుకూరు గ్రామ పంచాయతీ పరిధిలోని కొంత జనాభా కలిపి గతంలో ఎంపీటీసీ స్థానం ఉండేది. అయితే చిలుకూరు గ్రామ పంచాయతీ మున్సిపాలిటీలో విలీన కావడంతో అప్పోజిగూడ పంచాయతీ మిగిలిపోయింది. అప్పోజిగూడ పంచాయతీ జనాభా తక్కువగా ఉండటంతో దానిని వేరుగా ఎంపీటీసీ స్థానం చేయడానికి సరిపోయే జనాభా లేని కారణంగా ఈ పంచాయతీని రెడ్డిపల్లి ఎంపీటీసీ నియోజకవర్గంలో విలీనం చేశారు. అదే విధంగా పెద్దమంగళారం పంచాయతీలోని కొంత జనాభా, ఎల్కగూడ గ్రామ పంచాయతీలోని జనాభాను కలిపి గతంలో ఒక ఎంపీటీసీ స్థానం ఏర్పాటు చేశారు. కానీ ప్రస్తుతం పెద్దమంగళారం పంచాయతీ మున్సిపాలిటీలో కలిసిన నేపథ్యంలో ఎల్కగూడ గ్రామ పంచాయతీలో తక్కువ జనాభా ఉండగా ఎల్కగూడ పంచాయతీని మేడిపల్లి ఎంపీటీసీ నియోజకవర్గంలో విలీనం చేశారు. అభ్యంతరాల కోసం గురువారం అధికారులు మండల పరిషత్ కార్యాలయంలో డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వేశారు. ఆ గ్రామాల పరిధిలోని ప్రజలకు ఎలాంటి అభ్యంతరాలు ఉన్న శుక్రవారం తెలుపవచ్చని, ఫిబ్రవరి 1వ తేదిన అభ్యంతరాల పరిష్కారం, 3వ తేదీన తుది పబ్లికేషన్ వేయడం జరుగుతుందని ఎంపీడీవో సంధ్య తెలిపారు..

అప్పోజిగూడ, ఎల్కగూడ వేరే ఎంపీటీసీ స్థానాల పరిధిలోకి

మండలంలోని 8 గ్రామ పంచాయతీలు మొయినాబాద్ కేంద్రంగా ఏర్పాటు అయినా నూతన మున్సిపాలిటీలో విలీనం అయ్యాయి. అయితే 8 గ్రామ పంచాయతీల పరిధిలోని 8 ఎంపీటీసీ స్థానాలు మున్సిపాలిటి పరిధిలోనికి రాగా మొయినాబాద్ మండల పరిధిలోని 20 గ్రామ పంచాయతీల్లో కేవలం 9 ఎంపీటీసీ స్థానాలు మాత్రమే మిగిలాయి. అయితే అధికారులు ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి గురువారం అధికారులు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ స్థానాల పెంపునకు సంబంధించి డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను వేశారు. పెద్ద మంగళారం గ్రామ పంచాయతీ పరిధిలోని రెండు ఎంపీటీసీ స్థానాలు, చిలుకూరు గ్రామ పంచాయతీ పరిధిలోని రెండు ఎంపీటీసీ స్థానాలు, ఎన్కేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఒక ఎంపీటీసీ, స్థానం, హిమాయత్‌నగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఒక ఎంపీటీసీ స్థానం, అజీజ్‌నగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఓ ఎంపీటీసీ స్థానం, మొయినాబాద్, సురంగల్ రెండు గ్రామ పంచాయతీ